తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారుల చర్యలు

మన్యంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

చర్ల, మార్చి 13: మన్యంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు గురువారం చర్యలు చేపట్టారు. మండలంలోని ఆదివాసీ గ్రామాలు పూసుగుప్ప, వద్దిపేట, వెంకటచెర్వు గ్రామంలో ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికి సిబ్బందిని ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ఎన్ తిరుమలేశ్, డీఈలు, బ్రహ్మదేవ్, పి ఏసుబాబు, ఏఈలు, వి రాము, జాన్ అనన్య, మిషన్ భగీరథ సిబ్బంది ఉన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన డీఎస్పీ

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

పినపాక, మార్చి 13: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని గురువారం మణుగూరు డీఎస్పీ వంగ రవీందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈబయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆదివాసీ గూడెంలో టీవీ ఆర్టిస్టుల సందడి

గ్రామంలో సందడి చేస్తున్న టీవీ ఆర్టిస్టులు

పినపాక, మార్చి 13: మన గ్రోమోర్ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం అనే కార్యక్రమంలో భాగంగా తిర్లాపురం వలస ఆదివాసీ గ్రామంలో గురువారం టీవీ బజర్దస్త్ ఆర్టిస్టులు సందడి చేశారు. గ్రామస్తులకు ఆటల పోటీలు నిర్వహించారు. గ్రామ అభివృద్ధి నగదు, చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. గ్రామంలో సోలార్ సిస్టం ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. జబర్దస్త్ ఆర్టిస్టులు శ్రీ సత్య, గీతారాయల్, అనిల్, మన గ్రోమోర్ రిటైల్ హెడ్ బాబు, మార్కెటింగ్ మేనేజర్ శ్యాం సుందర్, రంజిత్ కుమార్, నాయకులు భద్రయ్య, శేఖర్, నర్సింహారావు పాల్గొన్నారు.

'పెదవాగు' రైతుల సంక్షేమానికి కృషి

రైతులతో మాట్లాడుతున్న జలగం ప్రసాదరావు

అశ్వారావుపేట/అశ్వారావుపేట రూరల్, మార్చి 13: మండలంలోని పెదవాగు పాజెక్ట్ ఆయకట్టు రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని మాజీ మంత్రి, జేవీఆర్ ట్రస్ట్ చైర్మన్ జలగం ప్రసాదరావు అన్నారు. ఆయకట్టు రైతులతో ఆయన గురువారం పెద్దవాగు ప్రాజెక్ట్ వద్ద సమావేశమయ్యారు. తన తండ్రి జలగం వెంగళవారం సీఎంగా ఉన్నప్పుడు 1978లో ఈ ప్రాజెక్టును నిర్మించారని అన్నారు. దీని కింద ఆంధ్రా, తెలంగాణలో కలిపి సుమారు 2,600 ఎకరాల వరకు ఆయకట్టు సాగయిందని చెప్పారు. మండలంలోని కావడిగుండ్ల, పండువారిగూడెం, అనంతారం గ్రామాల్లో ఆయన పర్యటించారు. సాగునీటి బోర్లను పరిశీలించారు. బోర్లు, మోటర్లు, విద్యుత్ లైన్లు కావాల్సిన రైతులు తననను సంప్రదించవచ్చని అన్నారు.

నిర్వాసితులకు న్యాయమైన ప్యాకేజీ ఇవ్వాలి

మణుగూరు టౌన్, మార్చి 13: సింగరేణి సంస్థ ఓపెన్‌కాస్టు విస్తరణ చేపట్టడం వల్ల అనేక గిరిజన, గిరిజనేతర రైతులు తమ జీవనాధారమైన సాగు భూములను కోల్పోతున్నారని వారికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. మణుగూరు మండలంలోని మణుగూరు, తిరుమలాపురం, రామానుజవరం గ్రామాల్లో భూమి కోల్పోతున్న వారికి కనీసం రూ.40 లక్షలు పరిహారం చెల్లించాలని, ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు రీయాబిలిటేషన్, రీసెట్టిల్‌మెంట్ ప్యాకేజీ కింద గృహ నిర్మాణ స్థలాలు, నెలకు రూ.25 వేలు జీవనభృతి ఇవ్వాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

టేకులపల్లి, మార్చి 13: మండలంలోని బొమ్మనపల్లి మొర్రేడు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఎస్సై పోగుల సురేష్ గురువారం సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజమానులైన కె.బాలకృష్ణపై, వి.అరవింద్‌పై కేసు నమోదు చేశారు.

బాధిత కుటుంబానికి మిత్రుల ఆర్థిక సాయం

అశ్వాపురం, మార్చి 13: ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందిన మల్లెలమడుగు గ్రామానికి చెందిన ముగ్గు కృష్ణ కుటుంబానికి బాల్య స్నేహితులు ఆర్థిక సాయం అందజేశారు. గురువారం దశదినకర్మల సందర్భంగా హమాలీ సంఘం నాయకుడు తులసి ఆనందరావు ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఈ మొత్తం అందజేశారు.

ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతి

వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మణుగూరు టౌన్, మార్చి 13: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో మణుగూరు ఓసీ విస్తరణ భూ సేకరణ కోసం ఏర్పాటు చేసిన పీసా గ్రామ సభ నిర్వహించారు. ఓసీ విస్తరణలో భూములు కోల్పోతున్నటువంటి గిరిజన, గిరిజనేతర రైతులకు తగిన ఉపాధి అవకాశాలు మెరుగైన ప్యాకేజీ కల్పించాలని కోరుతూ మణుగూరు సొసైటీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. తాళ్లపల్లి యాదగిరిగౌడ్, శ్రీనివాస్, జావీద్ పాషా, జక్కం రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

నేడు రామయ్యకు డోలోత్సవం, వసంతోత్సవం

మిథిలా స్టేడియంలో తలంబ్రాల తయారీకి ఏర్పాట్లు
నేటి నుంచి రామయ్య పెళ్లి పనులకు శ్రీకారం

భద్రాద్రి రామాలయం

భద్రాచలం, మార్చి 13: శ్రీరామ నవమి సందర్భంగా రామయ్య పెళ్లి వేడుకల్లో భాగంగా భద్రాచలం రామాలయంలో శుక్రవారం జరిగే డోలోత్సవం, వసంతోత్సవం కార్యక్రమానికి గురువారం అంకురార్పణ జరిగింది. ఏప్రిల్ 6వ తేదీన శ్రీసీతారామచంద్ర స్వామి కల్యాణం నిర్వహించనుండగా.. హోలీ పండుగ రోజు స్వామి వారికి వసంతోత్సవం నిర్వహించి, ముత్తైదువులు రోట్లో పసుపు కొమ్ములు దంచి పెండ్లి కొడుకును చేయడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఈ క్రమంలో గురువారం గోదావరి నుంచి పవిత్ర జలాలను తీసుకొచ్చి యాగశాలలో హోమం నిర్వహించారు. శుక్రవారం నుంచి స్వామివారి పెళ్లి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

తలంబ్రాల తయారీకి నేడు శ్రీకారం

సీతారామచంద్రస్వామి కల్యాణ తలంబ్రాల తయారీకి శుక్రవారం శ్రీకారం చుట్టనున్నారు. ఈ ఏడాది 300 క్వింటాళ్లకు పైగా తలంబ్రాలు సిద్ధం చేసి భక్తులకు అందజేయాలనే లక్ష్యంతో దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం 25 క్వింటాళ్ల తలంబ్రాలను ముత్తైదువుల సమక్షంలో భక్తులతో కలిసి తయారు చేయనున్నారు. ఈ వేడుకను వీక్షించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలిరానుండడంతో దేవస్థానం అధికారులు అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. మిథిలా స్టేడియం ఆవరణలో తలంబ్రాల తయారీ ప్రక్రియ చేపట్టనున్నారు.

నేడు పర్ణశాలలో వసంతోత్సవం

పర్ణశాల, మార్చి 13: పర్ణశాలలో శుక్రవారం హోలీ పర్వదినాన రాములవారికి వసంతోత్సవం నిర్వహిస్తున్నట్లు పర్ణశాల ఆలయ ఇన్‌చార్జి అధికారి అనీల్‌కుమార్ గురువారం తెలిపారు. పసుపు దంపుట, రాములవారి కల్యాణానికి తలంబ్రాలు కలపడం, వసంత కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం రాములవారిని పెళ్లి కొడుకుగా అలంకరించి, సాయంత్రం తిరువీధి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

అశ్వారావుపేటలో..

ఇల్లెందులో..

కొత్తగూడెం: టీబీజీకేఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేసిన వనమా వెంకటేశ్వరరావు

బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు గురువారం జిల్లావ్యాప్తంగా నిర్వహించాయి. నియోజకవర్గ కేంద్రాల్లో కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెంలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు కేక్ కట్ చేశారు.

– నమస్తే నెట్‌వర్క్, మార్చి 13:

రామాలయం పరిసరాల్లో మద్యం సీసాలు

చిత్రకూట మండపం ఎదురుగా ఖాళీ స్థలంలో మద్యం సీసాలను సేకరిస్తున్న పారిశుధ్య సిబ్బంది

భద్రాచలం, మార్చి 13: భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి వారి ఆలయ ఆవరణలో అపచారం చోటు చేసుకుంటుంది. ఆలయ ఆవరణలోని చిత్రకూట మండపం సమీపంలోని ఖాళీ ప్రదేశంలోనే కొందరు మద్యం సేవిస్తున్నట్లు తెలుస్తోంది. ఉదయం పారిశుధ్య సిబ్బంది ఊడ్చే సమయంలో మద్యం సీసాలు దర్శనమిస్తుండడంతో పాటు సమీపంలో సంచరించే భక్తులు సైతం ఈ దృశ్యాలను చూసి ఆశ్చర్యపోతున్నారు. దేవస్థానం అధికారులు ఎటువంటి చర్యలకు ఉపక్రమించకపోవడంపై భక్తుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఆలయంలో ఇటీవల కాలంలో ఏదో ఒక ఘటన వెలుగు చూస్తూనే ఉంది. లడ్డూల కౌంటర్లని సిబ్బంది లడ్డూలను చెత్త సంచుల్లో వేసి బయట భక్తులకు విక్రయించడం, కాంట్రాక్టు పద్ధతిపై పని చేసే ఓ మహిళ ఉద్యోగిని ఏకపక్షంగా తొలగించారనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఓ వైదిక సిబ్బంది కూతురు వద్ద బ్యాగులో భక్తులు ఇచ్చిన వస్త్రాలు దొరకడం ఎస్‌పీఎఫ్ సిబ్బంది గమనించి ఈవో దృష్టికి తీసుకెళ్లారు. పాడైపోయిన తలంబ్రాల్లోని ముత్యాలను తిరిగి ఉపయోగించేందుకు ప్రయత్నించడం, తాజాగా మద్యం సీసాలు కనిపించడం.. ఇలా ఏదో ఒక ఘటనతో రామాలయం ప్రతిష్టకు భంగం కలిగే సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఆలయంలోని సీనియర్ ఉద్యోగుల వర్గపోరుతో ఈవోలు సైతం సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సిన సమయంలో సరైన విధంగా వ్యవహరించడం లేదనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి.

ఎంపీ డీకే అరుణ దిష్టిబొమ్మ దహనం

దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

భద్రాచలం, మార్చి 13: బీజేపీ ఎంపీ డీకే అరుణ వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపొద్దని చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం భద్రాచలంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆమె దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సోయం జోగారావు, జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ.. తక్షణమే డీకే అరుణ తన మాటలను వెనక్కి తీసుకోవాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకి, బోయల ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కుంజా శ్రీను, తుష్టి సుబ్బారావు, కుంజా విజయ, రువ్వ సారిక, మడకం జోగారావు, కొర్స రవి, కె.చంద్రప్రసాద్, కోడి నాగేంద్ర, ఎస్.దేవరాజు, మనోజ్‌కుమార్, నందకిశోర్, జి.పండు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్‌లు అందజేత

మణుగూరు టౌన్, మార్చి 13: మణుగూరు ప్రముఖ పురోహితుడు శేషగిరిశర్మ ఆధ్వర్యంలో వైష్ణవి మిల్క్ సహకారంతో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. విద్యార్థులు అందరూ మంచిగా చదివి ఉత్తీర్ణులు కావాలని ఆశీర్వదించారు.

విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు వితరణ

అశ్వాపురం, మార్చి 13: మల్లెలమడుగు గ్రామానికి చెందిన ప్రముఖ గాయకురాలు దేవమణి గురువారం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు వితరణగా అందజేశారు. చదువు గొప్పతనాన్ని గుర్తించి కళామతల్లి ఫౌండేషన్ ఏర్పాటు చేసే ప్రతిఏటా అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పాఠశాల హెచ్ఎం, సిబ్బంది ఆమెను అభినందించారు.

రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

ములకలపల్లి, మార్చి 13: రుణం కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూలను ఎంపీడీవో రేవతి నిర్వహించారు. దరఖాస్తు చేసిన వారిలో 93 మందిలో 87 మంది హాజరయ్యారు. ఐసీడీఎస్ సీడీపీవో హేమ సత్య, ఏసీడీపీవో సీత, సూపర్‌వైజర్లు సామ్రాజ్యం, జ్ఞాన సుందరి, నాగమణి, ఎస్‌బీఐ మేనేజర్ మాలోత్ రవీందర్ పాల్గొన్నారు.

23న 'ప్రకృతి ఆరోగ్య మహాసభ'

కొత్తగూడెం టౌన్, మార్చి 13: స్థానిక ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో ఈ నెల 23న కొత్తగూడెంలో 'ప్రకృతి ఆరోగ్య మహాసభ' జరగనుంది. దీనికి ముఖ్య అతిథిగా రావాలని కోరుతూ కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు నిర్వాహకులు గురువారం మొక్కను అందించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య, ఆశ్రమం బాధ్యులు సుగుణారావు, మొక్కల రాజశేఖర్, బంగారి శంకర్, దయానందసాగర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ శిబిరం పరిశీలన

జూలూరుపాడు, మార్చి 13: స్థానిక పెండేల భాగ్యమ్మ స్మారక పాఠశాలలో ఫిజియోథెరపీ శిబిరాన్ని ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఫిజియోథెరఫిస్ట్ శ్రీదేవి నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఎంపీవో తులసీరామ్, జూలూరుపాడు కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ లక్ష్మీనర్సయ్య, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ నాగరమేష్, ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

భద్రాచలం, మార్చి 13: భద్రాచలం ఆర్టీసీ డిపోలో శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణీకులు తమ సమస్యలను ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని, 9959225960 నెంబర్‌కు పైన తెలిపిన సమయంలో సంప్రదించాలని కోరారు.

జానపద కళాకారుల సంఘం కమిటీ ఎన్నిక

పాల్వంచ, మార్చి 13: జిల్లా జానపద కళాకారుల సంఘం సమావేశం గురువారం కొత్తగూడెంలోని ప్రకృతి ఆశ్రమంలో జరిగింది. నూతన కమిటీని ఎన్నుకుంది. అధ్యక్షుడిగా షేక్ గద్దర్ పాషా, ప్రధాన కార్యదర్శిగా డప్పు జానకీరాం, కార్యదర్శివర్గ సభ్యులుగా మోదుగు జోగారావు, కొండలరావు, శంకర్ నాయక్, మణుగూరు జ్యోతి, మంతెన కొండలరావు, షేక్ ఖాసీం, ఎండీ మూర్తుజా, కాటూరి రాము, వీరా జయమ్మ, తాళ్లమంగ, కనకం కొమరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

బీసీ లైజన్ ఆఫీసర్‌గా నాగశేషు

ఇల్లెందు రూరల్, మార్చి 13: ఇల్లెందు బీసీ అసోసియేషన్ లైజన్ ఆఫీసర్‌గా ఎల్క్ట్రికల్ ఇంజినీర్ నాగశేషు ఎన్నికయ్యారు. సింగరేణి కోయగూడెం ఓసీ పిట్ కార్యాలయం ఆవరణలోగల కళావేదికలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన ఎన్నికయ్యారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, అధికారులు సాంబయ్య, పులి పూర్ణచందర్‌రావు, యాదగిరి, సౌరభ్ సుమన్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణా తరగతులు

కొత్తగూడెం సింగరేణి, మార్చి 13: నాలుగు రోజులపాటు జరిగిన 49వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులు గురువారం ముగిశాయి. ఉత్తమ ట్రైనీలుగా ఎంపికైన మల్లికార్జున్‌కు, బొటుకు శ్రీనివాసరావుకు బహుమతిని ట్రైనింగ్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ అందజేశారు. ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి, జమేదార్ బాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

రైతు వేదికల్లో ఏఈవోలకు శిక్షణ

చుంచుపల్లి, మార్చి 13: వ్యవసాయ విస్తరణ అధికారులకు స్థానిక రైతు వేదికలో రెండు రోజుల శిక్షణా తరగతులు గురువారం ముగిశాయి. డీఏవో బాబురావు, జేడీఏ గౌరి, ఏడీఏ సునీత, శిక్షకురాలు ఎం.అనిత తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

భద్రాచలం, మార్చి 13: ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అశోక్‌నగర్ కాలనీకి చెందిన జి.ఆకాష్(20) తన గదిలో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు ఎస్సై విజయలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆత్మహత్య ఎందుకు చేసుకున్నాడనేది తెలియరాలేదు.

బీసీలకు న్యాయం చేసింది బీఆర్ఎస్సే

భద్రాచలం, మార్చి 13: రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని భద్రాచలం బీఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్ పేర్కొన్నారు. భద్రాచలంలో గురువారం జరిగిన బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీ ముద్దుబిడ్డ దాసోజు శ్రావణ్‌కుమార్‌ను ఎమ్మెల్సీగా ప్రకటించిన వ్యక్తి కేసీఆరేనని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కల్పించాల్సిందేనని డిమాండ్ చేశారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, మార్చి 13: భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

17న క్రీడా పాఠశాలల్లో ఎంపికలు

అశ్వాపురం, మార్చి 13: ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు జిల్లాలో కిన్నెరసాని బాలుర, కాంచనపల్లి బాలికల క్రీడా పాఠశాలల్లో ఐదో తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 17న సోమవారం అశ్వాపురం మండలం గొందిగూడెం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఉదయం 9 గంటలకు ఎంపికలు చేపడుతున్నట్లు హెచ్ఎం చందు, క్రీడాధికారి బి.గోపాలరావు గురువారం తెలిపారు. బూర్గంపహాడ్, అశ్వాపురం, మణుగూరు, పినపాక, కరకగూడెం మండలాల్లో 2024-25 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు హాజరుకావచ్చని పేర్కొన్నారు. క్రీడా పాఠశాలలో ఎంపికకు హాజరయ్యే విద్యార్థులు నాల్గవ తరగతి స్టడీ సర్టిఫికెట్‌తో హాజరుకావాలని కోరారు.

పలు కుటుంబాలకు రేగా పరామర్శ

వల్లెపు కృష్ణను పరామర్శిస్తున్న రేగా కాంతారావు

అశ్వాపురం, మార్చి 13: మండల పరిధిలోని రామచంద్రాపురం పంచాయతీలో పలు కుటుంబాలను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు బుధవారం పరామర్శించారు. ఇటీవల గుండెపోటుకు గురైన కూసుకుంట్ల రామిరెడ్డిని, కొద్దిరోజుల క్రితం బైక్ యాక్సిడెంట్‌లో గాయపడిన బీఆర్ఎస్ నాయకులు వల్లెపు కృష్ణ ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. అనంతరం బ్రెయిన్ స్ట్రోక్‌తో ఇటీవల మరణించిన కావిటి గుట్టుమల్లు సంస్మరణ కార్యక్రమానికి హాజరై కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్‌కుమార్, ముండికుంట మాజీ ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, రామచంద్రాపురం మాజీ ఉపసర్పంచ్ టేకుల సురేష్‌రెడ్డి, మిట్టకంటి సురేందర్‌రెడ్డి, ఇసంపల్లి పున్నారావు ఉన్నారు.

పాఠశాల సముదాయ వార్షికోత్సవం

అశ్వారావుపేట టౌన్, మార్చి 13: అశ్వారావుపేట కాంప్లెక్స్ వార్షికోత్సవం గురువారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం పి.హరిత అధ్యక్షతన జరిగింది. పిల్లలు ఆటపాటలతో సందడి చేశారు. మండల స్థాయి ఉత్తమ పాఠశాలగా ఎంపికైన నందమూరి నగర్‌లోని ఉపాధ్యాయులను ముఖ్య అతిథి ఎంఈవో ప్రసాదరావు సన్మానించారు.

అశ్వారావుపేట రూరల్, మార్చి 13: మండలంలోని ఆసుపాక ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవవం గురువారం జరిగింది. ఈ పాఠశాల పూర్వ (విశ్రాంత) ఉపాధ్యాయుడు పరిశ పుల్లయ్యను, నారాయణపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్.పద్మావతిని గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు సన్మానించారు.

సుభద్ర కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సాయం

బూర్గంపహాడ్, మార్చి 13: మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామానికి చెందిన కుంజా సుభద్ర అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత గురువారం ఆమె నివాసానికి వెళ్లి సుభద్ర భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. దహన సంస్కారాలకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ముత్యాలమ్మ, వెంకన్న, నారాయణ, మహేష్, సంతోష్, నాగరాజు, నాగేశ్వరరావు, నారాయణ పాల్గొన్నారు.

నేడు సంతాన వేణుగోపాలస్వామి తిరుకల్యాణం

బూర్గంపహాడ్, మార్చి 13: మండల పరిధిలోని ఇరవెండిలో పవిత్ర గోదావరి నదీతీరాన కొలువైన సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో తిరుకల్యాణ మహోత్సవానికి వేళ అయ్యింది. 14న స్వామివారి తిరుకల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్రవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు కొనసాగనున్నాయి. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కల్యాణం అనంతరం సాయంత్రం గ్రామంలో శోభాయాత్ర నిర్వహిస్తారు. ఈ కల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య తెలిపారు.

అభివృద్ధి పనులను పూర్తిచేయాలి

భద్రాచలం, మార్చి 13: శ్రీరామనవమి, పట్టాభిషేకం వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో రామాలయ పరిసర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్వహిస్తున్న పనులను వేగంగా పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎంబీ. నర్సారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం 1వ వార్డు రామాలయం ఏరియాలో జరిగిన సీపీఎం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకులు భద్రాచలం పట్ల వారికున్న వివక్షను విడనాడాలని, అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో దనకొండ రాఘవయ్య, ఆది, వెంకన్న, సుధా, గంగ, పోసి, భవానీ పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా ఇంకుడుగుంతల నిర్మాణాలు

పినపాక, మార్చి 13 'జల సంచయ్'లో భాగంగా మండలంలోని 23 పంచాయతీల్లోని పాఠశాలల్లో గ్రామస్తులు, అధికారుల ఆధ్వర్యంలో శ్రమదానం చేసి 23 ఇంకుడు గుంతల నిర్మాణాలు పూర్తి చేసినట్లు ఎంపీడీవో సునీల్‌కుమార్ తెలిపారు. ఆయన బుధవారం ఇంకుడు గుంతల నిర్మాణాల శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కలెక్టర్ ఇంకుడు గుంతలను శ్రమదానం చేసి నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు, గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు.

ఇందిరమ్మ గృహ నిర్మాణాలు ప్రారంభం

పర్ణశాల, మార్చి 13: దుమ్ముగూడెం మండలంలోని పైలెట్ ప్రాజ